**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






Telangana | సంపుటి:1, సంచిక:225 | volume: 1, Issue:225 | శనివారం 14 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ ఆందోళన



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన మోదీ, ప్రాంతీయ భద్రత మరియు శాంతి స్థాపనపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల ప్రాణనష్టం, మౌలిక సదుపాయాల విధ్వంసం వంటి అంశాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయుల భద్రత, క్షేమమే భారత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రధాని స్పష్టం చేశారు. సరకు రవాణా, ఇంధన సరఫరా వంటి అంశాలు ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల ద్వారా రవాణా నిరంతరాయంగా సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. హింసకు ముగింపు పలికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధాని సూచించారు. పశ్చిమాసియా దేశాల్లో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఇరాన్‌లో సుమారు తొమ్మిది వేల మంది, ఇజ్రాయెల్‌లో నలభై వేల మందికి పైగా భారతీయులు ఉన్నారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే కొంతమంది విద్యార్థులు భారత రాయబార కార్యాలయం సహాయంతో స్వదేశానికి చేరుకున్నారని విదేశాంగ శాఖ తెలిపింది. మిగతా వారిని కూడా సురక్షితంగా తరలించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోదీ దేశంలో ఎల్పీజీ కొరత ఉందంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ పరిస్థితులను అడ్డంగా పెట్టుకుని కొన్ని వస్తువులను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అలాంటి అక్రమ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధాని తెలిపారు. 2014కి ముందు దేశంలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రస్తుతం దేశంలో ఐదు మిలియన్ టన్నులకు పైగా వ్యూహాత్మక చమురు నిల్వలు ఉన్నాయని ఆయన చెప్పారు. గత దశాబ్దంలో దేశ శుద్ధి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభాన్ని కూడా దేశం సమర్థంగా ఎదుర్కొంటుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

## మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతిపై
# కేసీఆర్ సంతాపం




**హైదరాబాద్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మరణంపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. పోలీస్ శాఖలో పలు కీలక హోదాల్లో పనిచేసి వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టిన ఉన్నతాధికారిగా ఆయన గుర్తింపు పొందారని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో హెచ్‌జే దొర చేసిన సేవలు ప్రశంసనీయమని కేసీఆర్ తెలిపారు. ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న హెచ్‌జే దొర హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు తరచుగా డయాలసిస్ జరుగుతుండేది. శుక్రవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. 1965 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హెచ్‌జే దొర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అడిషనల్ డీజీపీగా సేవలందించి అనంతరం డీజీపీగా బాధ్యతలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆయన పోలీస్ సేవల్లో విశేష గుర్తింపు పొందారు. 1993లో పీపుల్స్ వార్ గ్రూప్ లక్ష్యంగా చేసుకున్న కీలక పోలీసు అధికారుల జాబితాలో ఆయన పేరు కూడా ఉండటం ఆయన సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.

## మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

- కామేపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...
- రూ. 12.48 కోట్లతో రహదారి, మౌలిక సదుపాయాల పనులు...
- పేదలందరికీ సొంతింటి కల నెరవేరుస్తామన్న మంత్రి...




**ఖమ్మం, 13 మార్చి:** రాష్ట్రంలోని ప్రతి నిరుపేదకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం కామేపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పర్యటించిన మంత్రి సుమారు రూ. 12.48 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో, లాల్యతండ నుంచి జగన్నాథ తండ వరకు రూ. 3.33 కోట్లతో, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లతో రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా తాళ్లగూడెం పరిధిలో టేకులతండ, పింజరిమడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో చేపట్టనున్న రహదారి పనులను ప్రారంభించారు. ముచ్చర్ల, పింజరిమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా మిగిలిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయని, మార్చి నెలాఖరుకల్లా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏప్రిల్‌లో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రపతిని కలవాలనుకున్న తృణమూల్ నేతలకు నిరాశ



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవాలనుకున్న తృణమూల్ కాంగ్రెస్ నాయకులకు నిరాశ ఎదురైంది. రాష్ట్రపతి బిజీ షెడ్యూల్ కారణంగా గురువారం అపాయింట్‌మెంట్ ఇవ్వడం సాధ్యం కాదని రాష్ట్రపతి భవన్ కార్యాలయం తెలిపింది. బెంగాల్‌లో ఆదివాసీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరాలు అందించేందుకు తృణమూల్ కాంగ్రెస్ నేతలు రాష్ట్రపతిని కలవాలని భావించారు. ఈ మేరకు 12 మంది సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం సమావేశం కోరింది. అయితే రాష్ట్రపతి కార్యక్రమాలు ఇప్పటికే నిర్ణయించబడినందున ఈ సమయంలో సమావేశానికి సమయం ఇవ్వడం సాధ్యం కాదని రాష్ట్రపతి కార్యాలయం స్పష్టం చేసింది. దీంతో టీఎంసీ ప్రతినిధి బృందం వచ్చే వారం అయినా రాష్ట్రపతిని కలిసే అవకాశం ఇవ్వాలని మరోసారి లేఖ పంపినట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా బెంగాల్‌లో ఆదివాసీలకు అమలు చేస్తున్న పథకాల గురించి వివరించాలని టీఎంసీ నాయకులు భావించినట్లు తెలుస్తోంది. ఇటీవల పశ్చిమ బెంగాల్ పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న వివాదాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా సిలిగురి ప్రాంతంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా కొన్ని ప్రోటోకాల్ అంశాలపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏర్పడిన అపార్థాలను నివృత్తి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రపతిని కలవాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ టీఎంసీ నాయకులకు సూచించినట్లు సమాచారం. మార్చి 7న జరిగిన అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సిలిగురికి వెళ్లారు. అయితే బాగ్డోగ్రా విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు బెంగాల్ మంత్రులు ఎవరూ లేకపోవడం వివాదానికి దారితీసింది. అలాగే సిలిగురి సమీపంలో జరిగిన కార్యక్రమం వేదిక మార్పుపై కూడా రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను వివరించేందుకు టీఎంసీ నేతలు రాష్ట్రపతిని కలవాలని ప్రయత్నిస్తున్నారు.

## నెలసరి సెలవులపై చట్టం చేస్తే సమస్యలు: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** మహిళలకు నెలసరి సమయంలో తప్పనిసరిగా సెలవులు ఇవ్వాలనే చట్టాన్ని అమలు చేస్తే అది మహిళలకే సమస్యలు తెచ్చే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అలాంటి చట్టం అమలు చేస్తే చాలా మంది ఉద్యోగ దాతలు మహిళలను ఉద్యోగాల్లోకి తీసుకోవడానికి వెనుకాడే అవకాశం ఉందని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం తీసుకునే నిర్ణయాలు చివరికి వారి అవకాశాలను తగ్గించే పరిస్థితి రాకూడదని ధర్మాసనం తెలిపింది. నెలసరి సమయంలో మహిళలకు తప్పనిసరిగా సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని కోరుతూ న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇలాంటి చట్టాలు తీసుకురావడం వల్ల మహిళల ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. ఉద్యోగాలు ఇచ్చే సంస్థలు మహిళలను నియమించుకోవడంలో వెనుకడుగు వేయవచ్చని కోర్టు పేర్కొంది. అలాగే కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాయని తెలిపారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి అలాంటి నిర్ణయాలు ప్రత్యేక పరిస్థితుల్లో తీసుకున్నవని తెలిపారు. కానీ దేశవ్యాప్తంగా తప్పనిసరి చట్టంగా అమలు చేస్తే మహిళల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. అప్పుడు సంస్థలు మహిళలను నియమించుకోవడంలో వెనుకడుగు వేయవచ్చని, అది వారి వృత్తి జీవితంపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## ఇరాక్‌లో కూలిన అమెరికా సైనిక విమానం



**బాగ్దాద్:** ఇరాక్‌లో అమెరికాకు చెందిన సైనిక విమానం గురువారం రాత్రి కూలిన ఘటన కలకలం రేపింది. అమెరికా మిలిటరీకి చెందిన కేసీ-135 రీఫ్యూయలింగ్ విమానం ఈ ప్రమాదంలో పడినట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు. ఈ ఘటనలో రెండు విమానాలు భాగస్వామ్యమైనట్లు సమాచారం. అయితే ఇది శత్రు దాడి వల్ల గానీ, ఫ్రెండ్లీ ఫైరింగ్ కారణంగా గానీ జరిగిందని ఎలాంటి ఆధారాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. పశ్చిమ ఇరాక్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ రక్షణ చర్యలు ప్రారంభించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను త్వరలో వెల్లడించే అవకాశం ఉందని అమెరికా అధికారులు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన యువకుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత



**శంకరపట్నం:మార్చి13(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ. 5లక్షల చెక్కును ఏ.డి,కే శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడికల్ ఏఈ సంపత్ రెడ్డి,లైన్ ఇన్స్పెక్టర్ సమ్మయ్య,లైన్మెన్ రాజి రెడ్డి, హెల్పర్ సంపత్ పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా

**-ప్రజల సేవే నా ధ్యేయం :బీజేపీ నేత బత్తిని స్వామిగౌడ్...**

**ఇల్లంతకుంట, మార్చి 13 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామ ప్రజలు గత సర్పంచ్ ఎన్నికల్లో తిరస్కరించినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటూ వారి సంక్షేమం,గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్ తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో రహీంఖాన్‌పేట పాత ఎస్సీ కాలనీ వద్ద రూ. 50 వేల వ్యయంతో సింగిల్ ఫేజ్ బోర్ మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములు సహజమని,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానన్నారు. ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తూ పోతాయని,కానీ గ్రామానికి చేసిన అభివృద్ధి శాశ్వతంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రావుపల్లిలో గ్రామ సభ నిర్వహణ...



**-గ్రామాభివృద్ధి అంశాలపై చర్చ...**

**ఇల్లంతకుంట,మార్చి 13 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి అధ్యక్షతన గ్రామ ప్రజల సమక్షంలో సభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ఎంపీఓ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి ప్రియాంక,వార్డు సభ్యులు,కుల సంఘాల నాయకులు,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,అంగన్‌వాడీ టీచర్ సుగుణ,ఆశా వర్కర్ సొల్లు శాంత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు సిద్ధార్థ విద్యార్థి ఎంపిక...



**కరీంనగర్,మార్చి 13 (మన వార్త ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో స్థానిక భగత్‌నగర్‌లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 15న హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న 3వ తెలంగాణ రిలే కార్నివాల్ రాష్ట్రస్థాయి పోటీలకు అండర్□14 విభాగంలో 600 మీటర్ల పరిగెత్తు పోటీలో 6వ తరగతి చదువుతున్న ఎ.రిషిక్ ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం,ఇతర విద్యార్థులు పాల్గొని రిషిక్‌ను అభినందించారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన తహసిల్దార్...

**చిన్న శంకరంపేట మార్చి 13( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ మాలతి పరిశీలించారు, నిలువ ఉన్న కూరగాయలను పరిశీలించి నాణ్యమైన కూరగాయలు తీసుకోవాలని, అదేవిధంగా నిత్యావసర సరుకులు నిలువ ఉన్న గదిని పరిశీలించి పప్పుదినుసులను, విద్యార్థులకు అందజేస్తున్న పల్లి చెక్కిలు, స్నాక్స్ ను ఆమె పరిశీలించారు, టెండర్ వాళ్లు తీసుకువచ్చిన సమయంలో నాణ్యమైన వస్తువులను మాత్రమే తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ గీతకు ఆమె సూచించారు అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు, విద్యార్థులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు, అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను ఆమె పరిశీలించారు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరు మధ్యాహ్న భోజన వంటలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాలతి మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాని పరిశీలించడం జరిగిందని పాఠశాల పరిసరాలు అన్నీ కూడా శుభ్రంగా ఉంచుకోవడం, మధ్యాహ్న భోజన వంటలు, ఉపాధ్యాయుల పనితీరు సంతృప్తినిచ్చిందని ఆమె తెలిపారు, విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని ప్రతి రోజు కూడా ఇదే విధంగా నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రతి రోజు పాఠశాల పరిసరాలు అన్నీ కూడా ఇదేవిధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మాలతి తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ గీత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత తృతీయ వార్షికోత్సవ వేడుకలు...



**ఎల్లారెడ్డిపేట మార్చి 13 : (మన వార్త ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండగ గా జరిగాయి శ్రీ వాసవి మాత శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పూజారి జగన్నాథ్ దూబే గౌతం శర్మ చేతుల మీదుగా తృతీయ వార్షికోత్సవం సందర్భంగా పుణ్య హచనం గణపతి పూజ నవగ్రహ పూజా అష్టదిక్పాలక పూజ అభిషేకం హవనం హోమం ఘనంగా నిర్వహించారు,గుండా మల్లేశం గుప్తా బొమ్మ కంటి రాజయ్య గుప్తా బొమ్మకంటి రాజేశం గుప్తా గంప నాగేంద్రం గుప్తా దంపతుల చే హోమం కార్యక్రమం ప్రత్యేక పూజలు నిర్వహించగా స్థానిక వైశ్య సంఘం మహిళ భక్తులు కుంకుమ పూజలో పాల్గొన్నారు,అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ భోజన వసతి ఏర్పాటు చేశారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన తహసిల్దార్...



**చిన్న శంకరంపేట మార్చి 13( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ మాలతి పరిశీలించారు, నిలువ ఉన్న కూరగాయలను పరిశీలించి నాణ్యమైన కూరగాయలు తీసుకోవాలని, అదేవిధంగా నిత్యావసర సరుకులు నిలువ ఉన్న గదిని పరిశీలించి పప్పుదినుసులను, విద్యార్థులకు అందజేస్తున్న పల్లి చెక్కిలు, స్నాక్స్ ను ఆమె పరిశీలించారు, టెండర్ వాళ్లు తీసుకువచ్చిన సమయంలో నాణ్యమైన వస్తువులను మాత్రమే తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ గీతకు ఆమె సూచించారు అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు, విద్యార్థులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు, పలు రికార్డులను ఆమె పరిశీలించారు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరు మధ్యాహ్న భోజన వంటలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని ప్రతి రోజు కూడా ఇదే విధంగా నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రతి రోజు పాఠశాల పరిసరాలు అన్నీ కూడా ఇదేవిధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో తహశీల్దార్ మాలతి తోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ గీత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన నాయకుడికి హార్దిక శుభాశీస్సులు అందించిన మంత్రి సీతక్క ,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



**ములుగు జిల్లా మార్చ్ 13 మన వార్త ప్రతినిధి** ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ములుగు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువా తో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా ప్రయాణం చేసే ముందు కచ్చితంగా హెల్మెంట్ పెట్టుకొని వెళ్ళాలి అని పిలుపునిచ్చారు అదేవిధంగా పుట్టినరోజు సందర్భంగా హెల్మెంట్ లు పంచడం తో సుమన్ రెడ్డి నీ అభినంధించారు ఈ కార్యక్రమం..ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ , గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల బిక్షపతి చంద్రకళ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు చంద్ పాషా లతో పాటుగా జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య శిబిరం లో సర్పంచ్ ఎలగందుల నరసింహులు పాల్గొన్నారు



**ఎల్లారెడ్డిపేట మార్చి13: (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య శిబిరం లో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు గారిచే ప్రారంభించారు ప్రత్యేక వైద్య నిపుణులు 212 మందిని పేషెంట్లను చూడగా అవసరం ఉన్న వాళ్లని డిస్టిక్ ఏరియా హాస్పిటల్ సిరిసిల్ల కి రిఫర్ చేయడం జరిగింది దీనిలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ రజిత క్యాంప్ లోని పాల్గొన్నారు ఓపి మరియు అన్ని స్పెషలిస్ట్ దగ్గర వెళ్లి ప్రత్యేకంగా చూడడం జరిగింది ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు ఇందులో భాగంగా మండల విద్యాధికారి డాక్టర్, సరియాన్జుం మరియు supervisor, MLHP s , మరియు ANM లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి డీప్లారాథోడ్



**చిన్న శంకరం పేట మార్చి 13( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని మండల విద్యాధికారి డీప్లా రాథోడ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు సుమారు నెలరోజుల పాటు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట, తెలంగాణ మోడల్ పాఠశాల శంకరంపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జాపల్లి, లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలో మొత్తం 477 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు సూచించారు, విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా పరీక్షలు రాయాలని 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు, 40 రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి స్నాక్స్ అందజేసి విద్యాబోధన చేయడం జరిగిందని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

## ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుని ఫోరులో "పోరెడ్డి "



**ఎల్లారెడ్డి పేట మార్చి 13 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డి పేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామానికి చెందిన పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పోటీకి సుముఖత వ్యక్తం చేశారు, ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘానికి ఈ నెల 28 న ఎన్నికలు నిర్వహించాలని మండల కోర్ కమిటీ నిర్ణయించింది ఈ నెల 15, 16, తేదిలలో రెండు రోజులు నామినేషన్ వేయుట కు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఓంటి గంట వరకు ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని రైతు చర్చ మండలి లో ఏర్పాటు చేశారు నామినేషన్ ఫీజ్ 10,పదివేలు గా నిర్ణయించారు,నామినేషన్ వేసే అభ్యర్థికి ఇద్దరు ప్రతిపదించేవారు ఉండాలి మరియు నామినేషన్ వేసే అభ్యర్థి తమ గ్రామ సంఘంలో గాని మండల సంఘం లో సభ్యులుగా ఉండాలని పోటీ చేసే అభ్యర్థికానీ ప్రతిపాదించేవారుగాని మండల సంఘానికి ఎలాంటి బకాయిలు ఉండకూడదని నిర్ణయించారు, ఇట్టి మండల ఎలక్షన్స్ సంబంధించి పూర్తి బాధ్యత నిర్ణయాలు కోర్ కమిటీ కి ఉంటాయని కోర్ కమిటీ తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఏదైనా సమాచారం కావాలంటే జంకే ప్రవీణ్ రెడ్డి -అక్కపెల్లి 8897114150 రాగుల ఎల్లారెడ్డి -ఎల్లారెడ్డి పేట 9866806664 జంగా అంజిరెడ్డి -బండలింగం పెల్లి 9908897556 వారిని సంప్రదించాలని కమిటీ కోరింది,మండలంలోని పలు గ్రామాలకు చెందిన రెడ్డి సంక్షేమ సంఘానికి చెందిన యూత్ సభ్యులు అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నట్లు సమాచారం

## ములుగు జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆతుకురి మొల్ల మాంబ 585 వ జయంతి...



**ములుగు జిల్లా మార్చ్ 13 మన వార్తా ప్రతినిధి** ఈ కార్యక్రమం జిల్లా మాజీ అధ్యక్షులు ఆషాడపు దేవేందర్ మరియు కొమురపాలెం ధర్మారావు , సీనియర్ నాయకులు మద్రిపెల్లి రాజమౌళి ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు వేములపల్లి మల్లమ్మ సూచన మేరకు అధ్యక్షులు చెల్పూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఎర్రి గట్టమ్మ ఇంచర్ల వద్ద ఉన్న కుమ్మరి సంఘ భవనం లో మొల్ల మాంబ జయంతి ఉత్సవ కార్యక్రమం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపెల్లి విజయేందర్ మరియు కందికొండ అశోక్ అసోసియేట్ అధ్యక్షులు ఓదెల శరత్ కుమార్ శనిగరపు గణేష్ నాంపల్లి దేవేందర్ ఆరుట్ల రఘు ఓదెల ఉమాదేవి మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కుమ్మరి సంఘ భవనం దగ్గర అటుకూరి మల్లమాంబ జయంతి ఉత్సవ కార్యక్రమం జరుపుకోవడం జరిగింది

## తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ వర్ధ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవితక్క జన్మదిన వేడుక...




**ఎల్లారెడ్డిపేట మార్చి 13: (మన వార్తా ప్రతినిధి)** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క జన్మదిన వేడుకలను స్థానిక ఎల్లారెడ్డిపేట డే కేర్ సెంటర్లో వృద్ధులతో తో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వర్ధ సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రాబోయే కాలంలో తెలంగాణలో కొత్త పార్టీ పెడుతున్న సందర్భంగా అక్కకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే జాగృతి జిల్లా నాయకులు కదిరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో తెలంగాణ జాగృతి ఒక ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీగా ఎదగాలని కొత్త నాయకత్వాన్ని కోరుకుంటున్న తెలంగాణ ప్రజలకు జాగృతి ఒక దిక్సూచి కావాలని తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కవితక్క కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తు తెలంగాణ కవితక్కదే కవితక్క నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## ఈనెల 19న లోక కళ్యాణార్థం ఓమౌ జయః మహా గంగా మహా రుద్ర చండీ యజ్ఞం



**ఎల్లారెడ్డి పేట మార్చి 13 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డి పేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఓ మౌజయాః ప్రజ్ఞాన క్షేత్రంలో ఈనెల 19 వ తేదీన ఓ మౌజయః శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన మహోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థమై మహా గంగా మహా రుద్ర చండీ యజ్ఞం 24 గంటలు నిర్వీరముగా జరుపబడును, 19వ తేదీ గురువారం ఉదయం నాలుగు గంటల నుండి శుక్రవారం ఉదయం 4 గంటల వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పూర్ణాహుతి ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీ ప్రభు వారి అనుగ్ర ప్రవచనం జరుపబడును మహా శక్తిపీఠం ఉత్సవ ఊరేగింపు శ్రీ ప్రభు పల్లకి సేవ పురుషార్థ పంచాంగ శ్రవణం భారతీయ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు నగర సంకీర్తన దివ్య భజన అఖండ దీపారాధన కుంకుమార్చన భరతనాట్యం ప్రత్యేక హారతులు దివ్య సత్సంగం ప్రత్యేక ముద్ర ధ్యానం పుస్తకాల ఆవిష్కరణ ఉచిత అన్నదానం ఉచిత దివ్య ప్రసాద వితరణ జరుపబడును,పూర్ణహుతి సమర్పించుకోదలచిన భక్తులు ముందస్తు బుకింగ్ ద్వారా సమర్పించవచ్చు నని బంధుమిత్రులతో సహాయ పుణ్య కార్యక్రమములో పాల్గొని పరబ్రహ్మ సద్గురు వారి దివ్య అనుగ్రహమును పొందగలరని నిర్వాహకులు కోరారు,

## తెలంగాణ ఉమెన్స్ వాలీబాల్ టీమ్ అసిస్టెంట్ కోచ్ గా ముద్రకోలా అఖిల



**ఎల్లారెడ్డి పేట మార్చి 13 : (మన వార్తా ప్రతినిధి)** భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనబోయే తెలంగాణ ఉమెన్స్ వాలీబాల్ జట్టు అసిస్టెంట్ కోచ్ గా గ గొల్లపల్లి కి చెందిన సీనియర్ వాలీబాల్ ప్లేయర్ ఎంపికయ్యారు, . ఫిబ్రవరి 16, నుండి20, వరకు వేములవాడ పట్టణ కేంద్రంలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మార్చు 2 నుండి 12 వరకు జరిగిన ప్రత్యేక శిక్షణ శిబిరం లో పాల్గొన్న అఖిల తెలంగాణ ఉమెన్స్ జట్టును భువనేశ్వర్ లో ఈనెల 14 నుండి 20 తారీకు వరకు జరగబోయే జాతీయస్థాయి ఆటలలో పాల్గొనేందుకు మార్చి 13 నాడు ప్రయాణమై వెళ్లారు. తమ గ్రామ క్రీడాకారిణి రాష్ట్ర జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా ఎంపిక అయినందుకు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అఖిలకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షపరికరాలు రవాణా ఖర్చులు అందజేత...



**-అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి 13**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు సంబందించిన పరికరాలతో పాటు రవాణా సౌకర్య ఖర్చులు వారి సొంత నిధులతో అందజేసిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతిలో మంచు మార్కులు తెచ్చుకోవాలని ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులంతా ఒత్తిడికి గురి కాకుండా , ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలన్నారు. మొదటి ర్యాంక్ లక్ష్యంగా పెట్టుకొని పరీక్షలకు సన్నద్ధ మవ్వాలన్నారు. ఫలితాల్లో ఉతీర్ణత సాధించి తల్లి దండ్రులకు , చదువు చెప్పిన గురువులకు , గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు. గ్రామంలోని విద్యార్థులకు పరీక్ష సమయంలో ఇలా వారికి అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు అందించడం వారికి ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. గత 5 సంవత్సరాల నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు వారి సొంత ఖర్చుతో వారికి కావలసిన సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు బహుమతులను అందిస్తామన్నారు. ఇలాంటి సహకారమే కాకుండా గ్రామంలో ఉన్న విద్యార్థులకు చదువుకు సంబంధించి ఎటువంటి సహాయం చేయడానికైనా నేను సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ , వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ , ఎస్కే గాలిబి యాకుబ్ , బొమ్మరపు రామకృష్ణ , బొమ్మారపు లక్ష్మీ బాలరాజు , బిట్కూరు మహేష్ , వరిగంటి మానస నాగరాజు , ఎస్కే హమద్ , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## వంగపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ...

**-వైద్య సేవలు..సిబ్బంది రోగులకు అందిస్తున్న చికిత్స పై ఆరా...**

**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలి...**

**-వైద్యులకు సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి 13** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట




మండలం వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు , వైద్య సిబ్బంది హాజరు , రోగులకు అందిస్తున్న చికిత్స , మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని , అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందు బాటులో ఉండేలా చూడాలని , ఎక్స్పైర్ అయిన మందులను వెంటనే తీసేవేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని , రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు , విధానాన్ని కూడా ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ప్రధానం మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండి



**మధిర, మార్చి13(మనవార్త):**మధిర మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ ఇల్లందరపాడులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి చైర్మన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించారు.మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇల్లందులపాడు వ్యాప్తంగా ఉన్న కాల్వలను శానిటేషన్ సిబ్బంది శుభ్రపరిచారు.అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు.మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.మధిర మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని,ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,సామినేని రామనాథం,వాసిరెడ్డి నాగేశ్వరావు,కోట డేవిడ్, తాళ్లూరి రాధా కుమార్, బోడెపుడి గోపి,నంద్రు శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సాంకేతిక విద్యా విధానం పెంపొందించాలి..



**-పాతపల్లి సర్పంచ్ చైతన్య భారతి...**

**పెబ్బేరు.మార్చి 13 ( మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చైతన్య భారతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుని వర్షపు నీరు కురుస్తుందని తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, నూతన భవన నిర్మాణం చేయడానికి కృషి చేయాలని అధ్యాపక బృందం సర్పంచ్ విన్నవించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... పాఠశాల నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు విద్య పై పట్టు సాధించాలని, సాంకేతిక విద్యా విధానాలు అలవర్చుకోవాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. హెచ్ఎంగా ఉమారాణి, మాథ్స్ టీచర్ గా జాహ్నవి, వంశీ నాయుడు, ఇంగ్లీష్ టీచర్ గా ఉమారాణి, మహేష్, ఈ వీ ఎస్ టీచర్గా సమంత, పిటి టీచర్గా ఆంజనేయులు, అటెండర్ గా భాను ప్రకాష్ తో పాటు మరో పదిమంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కృష్ణవేణి, జానకి, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన. ప్రగతి వేదిక డిగ్రీ కళాశాలలో అంతర్గత నాణ్యత విద్యాపరమైన ఆడిన్



**-మన వార్త ప్రతినిధి...**

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మార్చి 13** గంభీరావుపేట మండల కేంద్రంలోని గత మూడు రోజుల నుంచి స్థానిక ప్రభుత్వం డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ప్రజా పాలన ప్రగతి నివేదిక భాగంగా ఇంటర్నల్ క్వాలిటీ అకాడమీ డిపార్ట్మెంట్స్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రభాకర్ మరియు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు పర్యవేక్షణలో రికార్డులను పరిశీలించి తకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్లో జరిగే ఆక్టివిటీస్ అన్నింటిని అనగా కర్రిక్యులర్ కోకారి కూలర్ ఎక్స్ట్రా కార్యకోలర్ ఇన్నోవేషన్ అవుట్ రీచ్ ప్రోగ్రాం రీసెర్స్ ఆర్టికల్ బుక్ పబ్లికేషన్స్ మరియు తదితర విషయాలన్నింటిపై ఏదైనా ప్రోగ్రాం జరిగిన వెంటనే తగిన ఆధారాలతో జెపిఆర్ఎస్ ఫోటోలతో యాక్టివిటీస్ ఫైల్స్ అన్నింటిని రికార్డు చేసి ఆ రిపోర్ట్ అన్నింటిని ఎప్పటికప్పుడు ఐక్యూ ఏసీ కి అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్లో ఇన్చార్జిలు అధ్యాపకులు మరియు అధ్యాపకురాలు ఉత్సాహంగా పాల్గొన్నారు

# పేకాట స్థావరం పై మెరుపు దాడి...



**ఎల్లారెడ్డిపేట మార్చి13: (మన వార్తా ప్రతినిధి)** వెంకటాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలిసి ఒక గుడిసె లో జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు యస్.ఐ రాహుల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడి చేయగా నలుగురు వ్యక్తులు జూదమాడుతూ కనిపించగా వారిని పట్టుకుని వారి వద్ద నుండి 04 మొబైల్ ఫోన్స్,02 మోటర్ సైకిల్స్,ప్లేయింగ్ కార్డ్స్ మరియు నగదు రూ. 8,100/- రూపాయలను సీజు చేసి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేయనైనది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి, హెచ్చరించారు.

## స్పోర్టెరి గేమ్ ఆన్ బ్యాడ్మింటన్ అరేనా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఘనంగా ప్రారంభం

**-యువతకు క్రీడల్లో ప్రతిభ చాటుకునే వేదికగా మారనున్న అకాడమీ...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చ్ 13 మన వార్త :**మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని 191వ డివిజన్ గణేష్ పంచశీల్ ఎన్క్లేవ్, రోడ్ 2లో నూతనంగా ఏర్పాటు చేసిన "స్పోర్టెరి గేమ్ ఆన్ బ్యాడ్మింటన్ అరేనా" ను ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడా



వేదిక స్థానిక యువతకు మరియు క్రీడా ప్రియులకు బ్యాడ్మింటన్‌లో తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు మంచి అవకాశంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్, సినీ నటుడు ప్రభాస్ శ్రీను హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటువంటి క్రీడా వేదికలు యువతను ఆరోగ్యకరమైన జీవనశైలికి దారి చూపడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాల్సిన నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయినప్పటికీ, అకాడమీ విజయవంతంగా నడవాలని తన శుభాకాంక్షలను తెలియజేశారు.అకాడమీ యజమానులు ప్రీతమ్, చరణ్ లతో పాటు స్థానిక నివాసితులు ప్రమోద్, శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, నాగేశ్వరరావు, దేవా, సంపత్ యాదవ్, వెంకటేష్, నవీన్ యాదవ్, దిడ్లా స్వామి, ప్రసాద్, ప్రవీణ్ అన్న, కేబుల్ శేఖర్, సందీప్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కాలనీ సభ్యులు మరియు స్థానిక నివాసితులతో కలిసి ప్రెసిడెన్సీ కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా అనుమతులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత పై అసత్య ప్రచారం...



**-అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హై లెవెల్ కమిటీ...**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 13** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ కలెక్టర్లు , ఎస్.పి లు , పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ. అమెరికా -ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందర గోళంలో పడేసేలా జరుగు తున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు , పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు , ఎస్.పి లు , పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని , గృహ వినియో గదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందర గోళం ఏర్పడినందునే రోజు వారిగా 72 శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు , విద్యా సంస్థలకు , వృద్ధాశ్రమలకు , ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రి బ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , సివిల్ సప్లై అధికారి రోజా రాణి , జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , మార్కెటింగ్ అధికారి సబితా , ఉద్యాన శాఖ అధికారి మాధవి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 13 మన వార్త:**మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అల్వాల్ సర్కిల్ పరిధికి చెందిన ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఆశా వర్కర్లుగా పనిచేస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చినా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు ఆ హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్,50 వేల అంత్యక్రియల సహాయం,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పిఆర్సీ ఏరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతినెల అందాల్సిన పారితోషికాలు కూడా సకాలంలో అందకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎన్‌హెచ్‌ఎమ్‌కు నిధులు పెంచాలని ఎమ్మెల్యేను కోరారు. ఇదిలా ఉండగా, వెంకటాపురం డివిజన్ లోని సుభాష్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వ భవనాలకు మార్చాల్సి వస్తే ఇంద్రానగర్ బస్ దవాఖాన లేదా మహిళా మండలి భవనానికి మార్చాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంటనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మరియు డిఎంహెచ్‌ఓ డా. ఉమా గౌరి దృష్టికి తీసుకెళ్లగా, కలెక్టర్ తాత్కాలికంగా అదే భవనంలో కొనసాగేందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆశా వర్కర్ల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వారి సమస్యలను తప్పనిసరిగా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ యుబిఎస్‌సి డాక్టర్ నౌరిన్ బేగం, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు ఉన్నికృష్ణన్, ఆశా వర్కర్లు కమల, కళ్యాణి, అమృత, జ్యోతి, వాగ్దేవి, కవిత, రూప, సంతోష, మీరా, సుగుణ, రాధ, రమ్యశ్రీ, ఆర్తి, ధృతి, లక్ష్మీ, రవళి, భవాని, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల రక్షణతో భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందుతాయి...



**–జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 13** భూగర్భ జలాలు పరి రక్షించడం వలన భవిష్యత్ తరాలకు తగినంత నీటి వనరులు అందుబాటులో ఉంటాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం రోజు కలెక్టర్ సమావేశ మందిరంలో కేంద్రీయ భూగర్భ జల బోర్డు ఆధ్వర్యంలో భూగర్భ జలాల సంరక్షణపై ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ , టెక్నికల్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటి ఎద్దడిని నివారించేందుకు భూగర్భ జల వనరులను కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. శాస్త్రవేత్తలు పరిశోధనలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని , ఇంకుడు గుంతలు నీటి కుంటల ద్వారా భూగర్భ జలాలను పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమంలో 100 మంది గ్రామీణ ప్రాంతంలో పని చేసే వారికి కేంద్రీయ భూగర్భ జల శాఖ వారి అధ్యయనాలను పూర్తిగా అవగాహన చేసు కోవాలన్నారు. సి జి డబ్ల్యూ రీజినల్ డైరెక్టర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పద్ధతుల ద్వారా భూగర్భ జల సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. అనంతరం భూగర్భ జలమండలి ముద్రించిన ఎన్ ఏ క్యూ యు ఐ ఎం రిపోర్ట్ , జిల్లా రీఛార్జ్ మ్యాప్ ను విడుదల చేశారు. జిల్లా భూగర్భ జల అధికారి జ్యోతి కుమార్ మాట్లాడుతూ భువనగిరి నీటి ఎద్దడిని నివారించేందుకు భూగర్భ జల వనరులను కాపాడు కోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సి జి డబ్ల్యూ బి శాస్త్రవేత్త యాదయ్య , రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , జె. ఏ. సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , సుధీర్ కుమార్ , మాధవి , సరిత , రేష్మ పిల్లాయి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు...

**–విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి ఎస్.సారంగపాణి...**



**మధిర మార్చి13( మన వార్త):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్రమ రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి రవాణా చేయాలని అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఇసుక ట్రాక్టర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా ఏసిపి సారంగపాణి తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ మధిర ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా రాష్ డ్రైవింగ్ చేసిన త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన లైసెన్స్ ఆర్ సి హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వైరా డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన, అమ్మకాలు చేపట్టిన అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు. ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వటం జరుగుతుందని ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మధిర సీఐ లు మధు, రమేష్ ,రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ శాఖమూడి రంగారావు



**మధిర మార్చి13( మన వార్త ):** దెందుకూరు హైస్కూల్లో రేపటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధిర సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ శాఖమూడి రంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం ఎం రాజకుమారీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని వారికి కావాల్సిన పరీక్షా సామాగ్రిని అందిస్తూ రాబోయే పరీక్షల్లో విద్యార్థులందరూ మంచి మార్కులతో విజయాన్ని సాధించాలని,దీవిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు సమావేశానికి హాజరైన ఆంజనేయ ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు అందిస్తూ ప్రణాళిక బద్దంగా చదివి ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు నిరంతర కృషి చేసి పరీక్షలు విజయవంతంగా రాయాలని గతం కంటే మిన్నగా ఫలితాలను సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారావు ని ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో డ్రైడే కార్యక్రమం



**ముస్తాబాద్ మన వార్త మార్చి 13** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో ఎక్కడ నీటి నిల్వలు ఉండకుండా, మురుగునీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటూ దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్, కార్యదర్శి నవ్య, ఏఎన్ఎం ప్రమీల, ఆశా వర్కర్లు శైలజ, కర్ణ తదితరులు పాల్గొన్నారు

## రాజాపేట మండలంలో పర్యటించిన కలెక్టర్ అనురాగ్ జయంతి...



**–ఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 13** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు అన్ని రకాల వైద్య సేవలందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిహెచ్సిలోని రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని , ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. వచ్చిన వాళ్ల వివరాలు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలని సూచించారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత పేషెంట్లకు ఏ ఏ ట్రీట్మెంట్ , మెడిసిన్స్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్ , మెడికల్ , లేబర్ రూమ్ లను పరిశీలించారు. గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని అందులో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకొని సాధారణ ప్రసవాల ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. రోగులతో మాట్లాడుతూ ఏ సమస్య తో వచ్చారని అడిగి తెలుసుకొని వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యులు , సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ , మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న నర్సరీని పరిశీలించారు. మొత్తం ఎన్ని మొక్కలు నాటారని , వాటిలో ఏ ఏ మొక్కలు నాటారని అడిగి తెలుసుకున్నారు. నర్సరీకి ప్రతిరోజు వచ్చి మొక్కలకు నీరు పోయాలని సూచించారు. అనంతరం అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించి మొక్కలను నాటి ఎందుకు వదిలేసారని , నీరు పోయడం లేదని చెట్టు చుట్టూ పిచ్చి మొక్కలు మొలచాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ అటు నుంచి నేరుగా ఎస్సీ బాలుర పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని అడిగారు. మీ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత కూడినదై ఉండాలన్నారు. వంటకు అవసరమైన వస్తువులను పరిశీలించారు. విద్యార్థులు పడుకునే రూములు టాయిలెట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా సిఐ నీ కలిసిన ప్రజా ప్రతినిధులు...



**ఎల్లారెడ్డి పేట మార్చి 13:(మన మార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండల సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ఓదెల వెంకటేష్ ను తిమ్మాపూర్ ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్, రాచర్ల బాకూరు పల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పడిగల రవీందర్ గుప్తా సర్పంచ్ భర్త రాజు లు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి శాల్వాలు కప్పి ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు వీరితోపాటు వార్డు మెంబర్లు జంగాల రాజు అశోకు అడప మహేందర్ పాడుప శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని కృతజ్ఞతలు తెలిపారు

## గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో ఘనంగా 'ల్యాబ్ టెక్నీషియన్స్ డే' వేడుకలు




**గజ్వేల్, మార్చ్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో అంతర్జాతీయ ల్యాబ్ టెక్నీషియన్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ మహేందర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ మాట్లాడుతూ రోగ నిర్ధారణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర ఎంతో కీలకమని, రోగులకు వేగవంతమైన, ఖచ్చితమైన వైద్య సేవలు అందించడంలో తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్యులకు, రోగులకు మధ్య వారధిలా ఉంటూ నాణ్యమైన పరీక్షలు నిర్వహించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా ఆసుపత్రికి చెందిన పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్య సిబ్బంది పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

## కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి



**గజ్వేల్ మార్చ్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట గజ్వేల్ మండల కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరి కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి సందర్భంగా శుక్రవారం మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ పాల్గొని వారు మాట్లాడుతూ రామాయణాన్ని తెలుగులో రాసిన మహిళ కవయిత్రి మొల్ల చిరస్మరణయురాలు అని, మహిళా లోకానికి వారు ఆదర్శవంతురాలని అన్నారు, ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ , 17వ వార్డు కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి 15వ వార్డు నక్క సంతోషి రాములు గౌడ్, 6వ వార్డు కౌన్సిలర్ బొగ్గుల స్వప్న సురేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు కాంగ్రెస్ నాయకులు,గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్ గోపాల్ రావ్, శివారెడ్డి, మరియు కుమ్మరి సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూరి రమేష్,గజ్వేల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొలిచెలిమె స్వామి , గజ్వేల్ మండల అధ్యక్షులు నాగపురి బాబు ,గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి , మండల కోశాధికారి నాగపురి మహేష్ మండల యూత్ అధ్యక్షులు నాగపురి చందు,మండల వృత్తి విభాగ అధ్యక్షులు శేగ్గారి కొండలు పట్టణ ఉపాధ్యక్షులు సత్యనారాయణ వడ్డేపల్లి యాదగిరి, కుమ్మర సంఘం నాయకులు కుమ్మరి పోచయ్య, కుమ్మరి యాదగిరి, కుమ్మరి నర్సయ్య, డాకురి బాలచంద్రం డాకూరి వీరేశం కానుగుల విట్టల్, తొవ్వల నరసింహులు, బొర్ర బాబు, శివకుమార్ .కుమ్మరి స్వామి, శనిగరం శ్రీనివాస్, బెజ్జంకి కిషన్, కుకునూరు శేఖర్, ఎనగంటి దశరథం,ఎనగంటి మల్లేశం, బోనకొండ స్వామి ఎలగందుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్‌లో తాగునీరు, మురుగు సమస్యలపై హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి ఎండీని కలిసిన

### మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చి 13 మన వార్త :**అల్వాల్ పరిధిలో తాగునీటి సరఫరా మరియు మురుగు పారుదల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్వాల్ ప్రాంతానికి సంబంధించిన పెండింగ్ మరియు ఇప్పటికే మంజూరైన పలు అభివృద్ధి పనులపై ఆమె విస్తృతంగా చర్చించారు. అల్వాల్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీటి సరఫరా, మురుగు పారుదల వ్యవస్థలకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా లైన్లు సరిపోకపోవడం, కొన్ని ప్రాంతాల్లో పాత పైపులు ఉండటంతో నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని వివరించారు. ఇప్పటికే మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆమె అధికారులను కోరారు. ఈ సందర్భంగా సంపత్ చిత్తారి కాలనీ మరియు బండబస్తీ ప్రాంత ప్రజల సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కాలనీలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున కొత్త వాటర్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ ఎండీ అశోక్ రెడ్డికి ఆమె వినతిపత్రం సమర్పించారు. అక్కడి ప్రజలు ప్రతిరోజూ తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, సరైన నీటి సరఫరా వ్యవస్థ లేకపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ పి అధికారులు సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. స్థానిక ప్రజలు కూడా తమ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## భారత్ నగర్, రాజీవ్ గృహ కల్ప, వాంబే కాలనీలలో పేద ముస్లిం కుటుంబాలకు "ఈద్ కా తుఫ్ఫా" పంపిణీ




**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మార్చి 13 మన వార్త :**పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలతో భక్తి పరవశ్యంలో మునిగిపోయిన ముస్లిం సోదర సోదరీమణుల ముఖాల్లో పండుగ ఆనందం నింపేలా "ఈద్ కా తుఫ్ఫా" పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఆపద్బాంధవుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు దిశానిర్దేశంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.నియోజకవర్గ పరిధిలోని భారత్ నగర్, రాజీవ్ గృహ కల్ప మరియు వాంబే కాలనీలకు చెందిన పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా, ఆత్మగౌరవంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మొత్తం 120 మంది పేద ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకలుగా "ఈద్ కా తుఫ్ఫా" అందజేశారు. ప్రభుత్వం అందించిన ఈ కానుకలను అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరియు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన కాలం. ఈ నెలలో ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసాలు ఉండి భగవంతుని ప్రార్థనలు చేస్తూ ఆధ్యాత్మిక భావనలో మునిగిపోతారు. అలాంటి పవిత్ర సమయంలో పేద కుటుంబాలు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను జరుపుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈద్ కానుకలను అందజేస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈద్ కానుకలను అందజేస్తోందని పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం పలు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు.అలాగే సమాజంలో ఉన్న బలహీన వర్గాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. మతం, కులం, వర్గం అనే తేడాలు లేకుండా అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రంజాన్ సందర్భంగా అందజేస్తున్న ఈద్ కానుకలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ నాయకులు ఆసిఫ్ ఉల్లా ఖాన్, సయ్యద్ ముస్తఫా, కమల్ సాహెబ్, అమీర్, సాదిక్, జలీల్, ఆరిఫ్, సంధాన, మన్సూర్ ఖాన్, శివరాజ్, అస్గరి బేగం తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ పేద కుటుంబాలను ఆదుకునే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా అందజేసిన ఈద్ కానుకలు పేద కుటుంబాలకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని వారు పేర్కొన్నారు.

## సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు...



**–నెడోక ప్రకటనలో తెలిపిన కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 13** జిల్లాలో 2027 జనగణన మొదటి దశ-హౌస్ లిస్టింగ్ & హౌసింగ్ సెంసస్ కు సంబంధించి జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ఉన్నందున తేది 16 సోమవారం 2026 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని , ఇట్టి విషయాని జిల్లాలోని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## వర్కోలు గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన,అక్షరాభ్యాసం



**కోహెడ,మార్చి 13(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వరుకోలు గ్రామంలో అంగన్వాడి సెంటర్లో శుక్రవారం సూపర్వైజర్ సాయి భవాని ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సుధగోని దేవరాజు హాజరై అన్న ప్రసన్న, అక్షరాబస్యం,శ్రీమంతం కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్, సూపర్వైజర్లు మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లోకి పంపకుండా అంగన్వాడి స్కూలుకు పంపాలని, బాలింతలకు తల్లులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలేటి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ



**–ముఖ్యఅతిథిగా: కొంగంటి తిరుపతి సర్పంచ్...**

**నడికూడా మండలం, మార్చి 13 మనవార్త** హనుమకొండ జిల్లాలోని నడికుడ మండలంలోని కంటాత్మకూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతు పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించేలా ప్రయత్నం చేయాలని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడే విధంగా కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ జీవన్ రెడ్డి , మాదారపు నవీన్, కుమార్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ములుగు మార్చి 13 మనవార్త** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గోవిందరావుపేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించి,అందరూ రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు ఇతర సిబ్బంది సమయానికి సమయపాలన పాటిస్తున్నారా లేదా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారా లేదా అనే అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు ఇతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ప్రజలు వేచి ఉండే పరిస్థితి రాకూడదని సూచించారు.గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు.ఆసుపత్రిలో అత్యవసర మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఫార్మా స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఫార్మసిస్ట్‌ను సూచించారు.ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగమైన అయినా పరికరాలను తొలగించాలని, ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి వార్డులు,వాష్‌రూమ్‌లను నిరంతరం శుభ్రం చేయించాలని,వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు, ఇతర సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఓదెల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మన వార్త తెలుగు దినపత్రిక విలేఖరి




**ఎల్లారెడ్డిపేట మార్చి13: (మన వార్త ప్రతినిధి)** నూతనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఓదెల వెంకటేష్ ను మన వార్త తెలుగు దినపత్రిక విలేఖరి మారేపు భూశంకర్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సీఐ ఓదెల వెంకటేష్ మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రజా ప్రతినిధులు కానీ నాయకులు కానీ ప్రజలు కానీ పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు వాట్సప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లాలో అనవసరమైన రెచ్చగొట్టే మత పరమైన విషయాలు సోషల్ మీడియాలో పెట్టొద్దని పెట్టిన వారిపై అడ్మిన్ లతో సహా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చని అన్నారు నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలను చైతన్యవంతులను చేయడానికి పత్రికలు ఎంతో ఉపయోగపడతాయి అని జర్నలిస్టుల పాత్ర ఇందులో కీలకము అన్నారు

## లారీ-ద్విచక్ర వాహనం డీ,ఒకరి పరిస్థితి విషమం-ఒకరికి గాయాలు



**శంకరపట్నం:మార్చి13(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం మొలంగూర్ ఎక్స్ రోడ్డు శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం,,శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన అంతడుపుల నరేష్ (35)వంగల సంపత్ రెడ్డి(48) వీరిద్దరూ ఒకే ద్విచక్ర వాహనంపై మొలంగూర్ పరిధిలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా,హుజురాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ మొలంగూర్ ఫంక్షన్ హాల్ నుండి మెట్పల్లి వెళుతున్న వీరి ద్విచక్ర వాహనాన్ని ఎదురెదురుగా ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో అంతడుపుల నరేష్ తలకు బలమైన గాయమవ్వగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు.వంగల సంపత్ రెడ్డి కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి,పైలట్ గోపి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కాంపౌండ్ వాల్ నిర్మాణంపై గ్రామస్థుల అభ్యంతరం



**ఎల్కతుర్తి మార్చి 13 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలకు వార్డ్ సభ్యులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ కు నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడితే పక్కనే ఉన్న ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఉన్న రాకపోక మార్గం మూసుకుపోయి ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామ ప్రజలు మరియు వార్డు సభ్యులు కలిసి శుక్రవారం ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రసాద్ రావుకు వినతిపత్రం సమర్పించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి హద్దులు నిర్ణయించి గ్రామ ప్రజలు తమ ఇండ్లకు మరియు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు సరైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలుగూరు రమేష్ బాబు దామెర తరుణ్ చంద్రగిరి కుమారస్వామి చంద్రగిరి ప్రశాంత్ గాజుల హరీష్ బండి రాజకుమార్ చిప్ప రామచందర్ గొల్ల రాకేష్ చంద్రగిరి అఖిల్ రాజయ్య హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## వైకుంఠధామం అధ్వాన్నం -అంతిమయాత్రకు అగచాట్లు!



**శంకరపట్నం:మార్చి13(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం వంకాయగూడెంలో నిర్మించిన వైకుంఠధామం నాణ్యత లోపంతో కూలిపోయే స్థితికి చేరింది.గత పాలకులు,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి దాపురించిందని,విద్యుత్ సరఫరా లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.మృతదేహాల ఖననానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయాని ఆరోపిస్తున్నారు.జిల్లా అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టి వాడుకలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలి

**–ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి...**

**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**తాడ్వాయి మార్చి 13 మనవార్త** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని,ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.ఎస్ తాడ్వాయి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలపై చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని,ఆలయ రిలేయింగ్ ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ గ్రామం లో మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో స్వయంగా భాగస్వామ్యం కావాలని గ్రామపంచాయతీ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలని అన్నారు.పరిశుభ్రత, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టిన అందరూ గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి విజయవంతం చేయాలన్నారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు.వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.పిల్లల ఎత్తు,బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని,పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రీ-స్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరస్వామి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీధర్,ఆర్ అండ్ బి డి ఈ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు రోహిణి, ఊరట్టం గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం శైలజ,వెంకటేష్ నాగమణి ప్రజాప్రతినిధులు, మేడారం ఆలయ గుత్తేదారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శ్రీరంగాపురం మార్చి 13 : (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన రేపల్లె పుష్పలత గత నాలుగు రోజుల క్రితం పాముకాటుతో మరణించిన విషయం తెలుసుకున్న స్నేహితులు,శుక్రవారం రోజు ఆమె కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎస్ఎస్సి బ్యాచ్ 2006-07 చెందిన పుష్పలత మరణించడం చాలా బాధాకరమని,ఈ సందర్భంగా పుష్పలత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని పుష్పలత కూతురి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని వారు తెలిపారు.

# హజ్రత్ అలీ షాహిద్ స్మరణలో ఇఫ్తార్ విందు...

**-లబ్బైక్ యా రసూలల్లా యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమం...**

**ఇల్లంతకుంట,మార్చి 22 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలో హజ్రత్ అలీ షాహిద్ స్మరణలో లబ్బైక్ యా రసూలల్లా యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించి ఉపవాస విరమణ చేశారు.ఈ కార్యక్రమంలో యువకులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.డి. సమీర్, ఎం.డి. ఆశ్వక్, ఎస్.కె. ఇమ్రాన్ అలీ, ఎస్.కె. అజ్మత్, ఎం.డి. సుమేర్, ఎం.డి. సల్లు, ఎం.డి. జమీర్, ఎం.డి. ఫైజాన్, ఎం.డి. సోహెల్, ఎం.డి. షహేబాజ్, ఎం.డి. ఇమ్రాన్, ఎస్.కె. ఓవైజ్, ఎస్.కె. రయ్యాన్ తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేటలో ఇలాంటి గ్యాస్ కూడా తెలియదు...




**-తహాశీల్దార్ రజనీకుమారి...**

**రామాయంపేట మార్చి 13( మన వార్త ప్రతినిధి)** ఈనెల 14వ తేదీ నుండి వచ్చే నెల 13వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తహాశీల్దార్ రజనీ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163వ సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరు కూడా జిరాక్స్ కేంద్రాలు తెరవకూడదని ఆమె తెలిపారు అదేవిధంగా రామాయంపేట మండలంలో ఎలాంటి గ్యాస్ కొరతలేదని గ్యాస్ బుకింగ్ కోసం గతంలో చేసుకున్న విధంగానే చేసుకోవాలని కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్.పీ గ్యాస్ గోదాం మరియు దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. రామాయంపేట మండలంలో ఎలాంటి గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కోసం ఎలాంటి ఆందోళన చెందకూడదని తెలిపారు.

# ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,వాటర్ బాటిళ్లు పంపిణీ




**శంకరపట్నం:మార్చి13(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సెస్సీ విద్యార్థులకు కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి పరీక్ష ఫ్యాడ్లు,వాటర్ బాటిల్లు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ తెలిపారు.శనివారం నుండి ఎస్సెస్సీ పరీక్షలు ప్రారంభమవుతుండగా విద్యార్థుల సౌలభ్యం కోసం స్థానిక ఎస్సై పరీక్ష ఫ్యాడ్లు,వాటర్ బాటిల్లు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు.పోలీస్ వారు శాఖ పరంగా మాత్రమే కాకుండా సామాజిక కోణంలో ఆలోచన చేస్తూ సేవ చేయడం పట్ల ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తలుపులపై పరీక్షల సమయసా సారీ ని...



**-విద్యార్థుల విజయానికి మార్గ నిర్దేశిని...**

**మన వార్త ప్రతినిధి గంభీరావుపేట మండలం మార్చి 13** గంభీరావుపేట మండల కేంద్రంలో దమ్మన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు రేపటి నుండి ప్రారంభం కావాలన్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నేపథ్యంలో జడ్పీహెచ్ఎస్ దోమల పేట ఉపాధ్యాయులు వినూత్న అవగాహన కార్యక్రమాలు చేపట్టారు పరీక్షల మధ్య మూడు నుండి నాలుగు రోజులు గ్యాప్ ఉండడంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పరీక్ష తేదీలను స్పష్టంగా గుర్తుంచుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల టైం టేబుల్ ను స్టిక్కర్ల రూపంలో ముదిరించి ఉపాధ్యాయులు స్వయంగా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలుసుకున్నారు అనంతరం ఆస్తికాలను వారి ఇంటి తలుపులపై అంటించేలా చేసి పరీక్షల తేదీలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా చర్యలు చేపట్టారు అదేవిధంగా పరీక్షల మధ్య ఉన్న గ్యాప్ రోజుల్లో ప్రభుత్వ ము చేపడుతున్న కార్యాచరణ ప్రణాళిక పై వివరాలు ఉన్న కరపత్రాలను కూడా విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు భోజన గారి నారాయణ మారేపల్లి రాజు శనిగరం నారాయణ పదవ తరగతి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ వినూత్న ప్రయత్నాన్ని తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు అభినందించారు



# 100 ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తేవాలి ...



**-తహసిల్దార్ మాలతి...**

**చిన్న శంకరంపేట మార్చి 13 ( మన వార్త ప్రతినిధి)** ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు మండలంలోని 477 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందని మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తహాశీల్దార్ మాలతి తెలిపారు, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు సమయానికంటే ముందే 9 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు, పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి మండలానికి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు, పరీక్ష సమయంలో మానసికంగా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకొని తమ హాల్ టికెట్ను చూసుకొని రూమ్ లోకి వెళ్లాలని ఆమె తెలిపారు.

# నాణ్యమైన విద్యకై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి...




**-కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమేష్...**

**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):**నాణ్యమైన విద్యకై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో విద్యార్థులు చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం వచ్చే విద్యాసంవత్సరం 2026-27 డిగ్రీ లో ప్రవేశాల కోసం ప్రచారం చేశారు. జమ్మికుంట పట్టణంలోని ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద డిగ్రీ అడ్మిషన్లకై ప్రచారం చేశారు. విద్యార్థులకు కరపత్రాలను అందజేసి కళాశాలలోని డిగ్రీ కోర్సులు, వసతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత విద్య అర్హతలు గల, అనుభవం ఉన్న అధ్యాపకులు ఉన్నారన్నారు. కళాశాలలో గత విద్యా సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మూడు జిజ్ఞాన స్టడీ ప్రాజెక్ట్ లు ఎంపికయ్యాయని తెలిపారు. అలాగే పలువురు విద్యార్థులు ఉస్మానియా, కాకతీయ, శాతవాహన వంటి విశ్వవిద్యాలయాలలో పీజీ సీట్లు సాధించారన్నారు. కళాశాలలో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ లు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన క్రీడా మైదానం, తరగతి గదులు, జాతీయ సేవా పథకం వంటి సేవలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. కళాశాలలో టీఎస్ కేసీ నుండి ప్లేస్ మెంట్ సెల్ ఉందన్నారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ ఎస్. ఓదెలు కుమార్, కె. రాజేంద్రం, డా.కె. గణేష్, శ్యామల, డా. మాధవి, ఉమాకిరణ్, సి. రాజకుమార్, వి.కిరణ్ కుమార్, ఎంబాడీ రవి, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎల్.రవీందర్, ఎన్, మమత, ఎన్.శ్రీనివాస్, పి. సుష్మ, పి. రవి ప్రకాశ్ రావు, ఎ. రమేష్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్,పి. స్వప్న, ఎస్.దీనా, అనూష, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం...

**-ఫైర్ సిబ్బంది అప్రమత్తంతో పెద్ద ప్రమాదం తప్పింది...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మార్చి 13 మన వార్త :**అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లో ఉన్న లప్పం ఫ్యాక్టరీ లైన్ ప్రాంతంలో మధ్యాహ్నం స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. జనావాసాల మధ్యలో ఉన్న ఈ స్క్రాప్ దుకాణంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజిన్ మరియు డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే అప్పటికే స్క్రాప్ దుకాణంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్, పేపర్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలు పూర్తిగా కాలిపోయినట్లు తెలుస్తోంది.ఈ ఘటన మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. స్క్రాప్ దుకాణంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్, పేపర్ వంటి దహనశీల పదార్థాల కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. మంటలు ఎగసిపడుతున్న దృశ్యాలను చూసిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వేగంగా స్పందించి మంటలను నియంత్రించడంతో చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మంటలు వ్యాపించకుండా నిలువరించారు.ఈ స్క్రాప్ దుకాణం జనావాసాల మధ్య ఉండటంతో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు. మంటలు అదుపులోకి రావడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.అయితే నివాస ప్రాంతాల్లో ఇటువంటి స్క్రాప్ దుకాణాలు నిర్వహించడం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్, పేపర్ వంటి పదార్థాలను పెద్ద మొత్తంలో నిల్వ చేయడం వల్ల అగ్నిప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో జనావాసాల మధ్య స్క్రాప్ గోదాములు మరియు ఇలాంటి వ్యాపారాలపై జిహెచ్ఎంసి మరియు హైడ్రా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇలాంటి దుకాణాలు నిర్వహిస్తే ప్రజల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నివాస ప్రాంతాల నుండి స్క్రాప్ దుకాణాలను తరలించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆధారాలు లేవని లిక్కర్ కేసును కోర్టు కొట్టి వేసినప్పటికీ బిజెపికి సిగ్గు రాలేదు



**గజ్వేల్ మార్చ్ 13 మన వార్త ప్రతినిధి** లిక్కర్ కేసులో కవితపై ఎలాంటి ఆధారాలు లేవని, సిబిఐ మోపిన అభియోగాలను ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు కొట్టివేస్తూ స్పష్టమైన తీర్పు చెప్పినప్పటికీ కేంద్రంలోని బిజెపి సర్కార్ కు తగిన బుద్ధి రాలేదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆ సంస్థ లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లిక్కర్ కేసులో పరువు పోగొట్టుకున్న బిజెపి సిబిఐ ని అడ్డం పెట్టుకొని మళ్ళీ హైకోర్టు పేరిట నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే తమకు కోర్టులు, చట్టాలు, న్యాయ వ్యవస్థ, రాజ్యాంగంపై సంపూర్ణ నమ్మకం ఉందని, కవితపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినప్పటికీ నిర్దోషిగా బయటపడడం ఖాయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా కింది కోర్టుల తీర్పులతో ఉన్నత న్యాయస్థానాలు ఏకీభవిస్తూ తీర్పులు చెబుతుండగా, కవిత విషయంలో కూడా అదే పునరావృతం అవుతుందని తెలిపారు. అయితే సరిహద్దు దేశ ముష్కరుల దాడి, చమురు సరఫరా, ట్రంప్ భారత్ పట్ల చేస్తున్న ప్రకటనలతో దేశ పరువు ప్రతిష్టలు మంటగలుస్తుండగా, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఈ కేసును తిరగదోడుతూ సిబిఐని ఎగదోస్తున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా సొంత ప్రయోజనాల కోసం సిబిఐ లాంటి రాజ్యాంగ వ్యవస్థలను వినియోగించుకోవద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ బిజెపి అగ్రనేతలకు బుద్ధి రావడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని కొందరు బిజెపితో కుమ్మక్కై జాగృతి వ్యవస్థాపకులు కవితను వేధింపులకు గురిచేస్తుండగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న వారి బండారం బయట పెడతామని హెచ్చరించారు. దేశాన్ని సర్వనాశనం చేస్తున్న బిజెపి కుట్రలు, కుతంత్రాలను బహిర్గతం చేసే క్రమంలో అన్ని పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

**రాజన్న సిరిసిల్ల, మార్చి 13 (మన వార్త )**ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.34 కేంద్రాల్లో పరీక్షలు..పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి గరిమ అగ్రవాల్, కలెక్టర్

# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి పోషకాహారం అందించాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**-సిరిసిల్ల అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి -13(మన వార్త )**అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారు? రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి.. గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.



# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు...



**-వదంతులు, అసత్య ప్రచారాలు నమ్మవద్దు...**

**రాజన్న సిరిసిల్ల, మార్చి - 13 (మన వార్త )**జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల పంపిణీ, స్టాక్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కమిటీ సభ్యులు, సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీ జిల్లా చైర్మన్ గా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులు ఉంటారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచించిన ధరలకు మాత్రమే సిలిండర్లను విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్లు, అనాథ శ్రమాలు, ఆస్పత్రులకు ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించవద్దని, బ్లాక్ దందా చేయవద్దని సూచించారు. సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాభాయ్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, అఫ్జల్ బేగం, సౌజన్య, రూపేష్, లక్ష్మీరాజం, రజిత, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సరిపడా గ్యాస్ సిలిండర్లు...

**-పౌర సరఫరాల,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి....**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 13 (మన వార్త )**రాష్ట్రంలో ప్రజలకు సరిపడా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని పౌర సరఫరాల,హౌనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్లు, నీటి పారుదల ప్రాజెక్టులలో నీటి నిలువ, యాసంగి పంటల కొనుగోలకు ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ,హౌమార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,హౌప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,హౌతదితర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో పౌర సరఫరాల,హౌనీటిపారుదల శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పౌర సరఫరాల,హౌనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో డొమెస్టిక్ సిలిండర్లకు కొరత లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు, ఆసుపత్రులు, అనాథ ఆశ్రమాలు సిలిండర్లకు కొరత లేకుండా చూడాలని సూచించారు. ఈ మేరకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సిలిండర్లు పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. లష్కర్ నుంచి ఉన్నత స్థాయి అధికారి వరకు అందు బాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ లలో నీటి నిలువలు పరిశీలిస్తూ నీటిని విడుదల చేయాలని సూచించారు. పంటలకు సాగు నీరు అందించాలని తెలిపారు. యాసంగి సీజన్ పంటల కొనుగోలుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యానవన శాఖ పంటల సాగుతో లాభాలపై వివరించాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లోహౌఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల శాఖ అధికారి రాధా భాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నియోజకవర్గానికి రూ. 24కోట్ల నిధులు



**నిజామాబాద్ జిల్లా ఆర్ సి రిపోర్టర్ పి.సుధాకర్ ( మన వార్త ) మార్చి 13**రాష్ట్రంలోనే అత్యధిక మహిళా భవనాలు నిజమాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపేట వేస్తుంది అంగన్వాడీ,గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు,పాఠశాలలో టాయిలెట్లకు నిధులు మంజూరు అభివృద్దే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి రూ. 24 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శుక్రవారం మీడియాతో అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల వివరాలు వెల్లడించారు. నియోజకవర్గం మొత్తంగా.. వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధుల వివరాలు ఇలా అంగన్వాడీ భవనాలు 26, నిధులు ఒక్కో అంగన్వాడీ భవనం వ్యయం రూ. 12 లక్షల చొప్పున మొత్తం 26 భవనాలకుహౌరూ. 3 కోట్ల 12 లక్షలు. మహిళా భవనాలు : 125 (రాష్ట్రంలోనే అత్యధిక మహిళా భవనాలు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో) నిధులు ఒక్కో భవనం రూ. 10 లక్షల చొప్పున మొత్తం 125 భవనాలకు రూ. 12 కోట్ల 50 లక్షలు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్38,పాఠశాలల్లో పనుల నిమిత్తం నిధులు ఒక్కో పాఠశాలకు రూ. 2 లక్షల చొప్పున మొత్తం 38 పాఠశాలల్లో రూ. 76 లక్షలు. గ్రామ పంచాయతీ భవనాలు : 38 భవనాలు. నిధులు ఒక్కో భవనం రూ. 20 లక్షల చొప్పున మొత్తం 38 భవనాలకు రూ. 2 కోట్ల 60 లక్షలు. సిసి రోడ్లకు రూపాయలు 5. కోట్లు

## జగదాంబ తండా వివాహానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 13** సిరికొండ మండలం జగదంబ తండా సర్పంచ్ శ్రీమతి సుగుణ కుమారుడు శ్రీ రవి నాయక్ వివాహ సందర్భంగా కొత్త దంపతులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భాస్కర్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి ఎర్రన్న గారు, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బకారం రవి గారు, నర్సారెడ్డి రెడ్డి గారు, దేగం సాయన్న గారు మరియు సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు తదితరులు హాజరై కొత్త జంటను దీవించి ఆశీర్వదించడం జరిగింది.

# ప్రతిష్టాత్మకంగా పట్టణ ప్రగతి...




**- వార్డు పరిశీలన...**

**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు లో కౌన్సిలర్ యాట్ల సునీత అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా అవసరాలు ప్రజల మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా వార్డులో ప్రతి వీధి లో తిరుగుతూ సమస్యలు గుర్తించారు. మరియు నూతన డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాట్లు, సిసి రోడ్లు. మిషన్ భగీరథ పైప్ లైన్లు, నూతన కులాయి కనెక్షన్లు గురించి చర్చించారు. వార్డులో మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలు శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగించి, రోడ్లను శుభ్రపరచడం, బ్లీచింగ్ వేయించడం, పైప్ లైన్ మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ జావేద్, ఏఈ వికాస్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, సీ ఎల్ ఆర్ పి జ్యోతి, ఆర్ పి విజయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ పిట్టల శ్వేతా రమేష్, మాజి వార్డు మెంబర్ పిట్టల ఉప్పలయ్య, హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ రోమాల రాజ్ కుమార్, యూత్ నాయకులు ఎదులాపురం రాజేష్, మిర్యాల కార్ రాకేష్, జమీర్, సప్పిడి రాజయ్య, మహిళా నాయకురాలు మిర్యాల కార్ మమత, ముదిగిరి లక్ష్మీ, పోలు సరోజన, సప్పిడి సమ్మక్క , మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మార్చి 13 (మన వార్త )**తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు..స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ విప్ కి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు

## ఆన్‌లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి మోసాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్




**వేములవాడ మార్చి 13 (మన వార్త )**గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27), స్వగ్రామంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజారిగా పని చేస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోవడంతో, మళ్లీ బెట్టింగ్ ఆడేందుకు సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చెన్నమాధవుని రామరాజు (రిటైర్డ్ MEO) ప్రతిరోజు వాకింగ్ కోసం ఓద్యారం గ్రామానికి వచ్చేవాడు. ఈ పరిచయాన్ని ఉపయోగించుకున్న సాయితరుణ్, రామరాజుతో స్నేహం పెంచుకుని అతని దగ్గర డబ్బులు కాజేయాలనుకొని, ఒకరోజు రామరాజు ఇంటికి వెళ్లి,అతని మొబైల్‌లో PhonePe, Paytm అప్లికేషన్లు సరిగా పనిచేయడం లేదని చెప్పి కొత్త పిన్ నంబర్లు సెట్ చేస్తానని నమ్మబలికాడు. తనకు గుర్తుండేలా పిన్ నంబర్లు మార్చడు. ఆతరువాత రామరాజు తిరుపతికి దర్శనానికి వెళ్లాలని చెప్పడంతో, దర్శన టికెట్లు మరియు ట్రైన్ టికెట్లు బుక్ చేస్తానని నమ్మించి అతని మొబైల్ తీసుకున్నాడు. అలా రామరాజుకు తెలియకుండా అతని ఫ్రాష్త్రశీఅవూవ, Paytm ద్వారా విడతల వారీగా మొత్తం రూ. 18,46,885/- ను ఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు. తర్వాత ఆ డబ్బులను హరీష్ ద్వారా cricbet99 అనే బెట్టింగ్ యాప్‌లో సాయితరుణ్ ఐడీలకు ట్రాన్స్ఫర్ చేయించి బెట్టింగ్ ఆడాడు. ఇందుకు ప్రతిగా హరీష్‌కు కమిషన్ రూపంలో దాదాపు రూ. 1 లక్ష ఇచ్చాడు. అయితే ఆ మొత్తం డబ్బు కూడా బెట్టింగ్‌లో పోయింది. రామరాజు టికెట్ల గురించి అడిగినప్పుడల్లా సాయితరుణ్ వివిధ కారణాలు చెబుతూ తప్పించుకుంటూ వచ్చాడు. చివరకు మోసపోయానని గ్రహించిన రామరాజు బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై బోయినపల్లి ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేశారు. తదుపరి వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేపట్టారు, ఈ క్రమంలో నిందితుడు కొంతకాలం ఉత్తరప్రదేశ్‌లోని దేవాలయాలకు వెళ్లి అక్కడే ఉండి, తరువాత తిరిగి ఓద్యారం వచ్చి హరీష్‌ను ఫోన్ చేసి వెంకట్రావుపల్లి గ్రామంలోని రాజన్న హోటల్ వద్దకు రమ్మనగా సాంకేతికత ఆధారంగా వేములవాడ రూరల్ సీఐ. శ్రీనివాస్ సాయి తరుణ్, హరీష్ లను అరెస్ట్ చెసి వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు , నగదు 80,000 నగదు స్వాధీన పర్చుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఫోన్‌పే, పేటీఎం వంటి డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన పిన్ నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## భక్తుల పట్ల మర్యాదగా ఉండాలి: వేములవాడ ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్



**వేములవాడ మార్చి 13 (మన వార్త )**దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రానికి వచ్చే భక్తుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకమైన ప్రవర్తనతో ఉండాలని వేములవాడ పట్టణ ట్రాఫిక్ సీఐ. మోడెం సురేష్ సూచించారు. శుక్రవారం నాడు తిప్పపూర్ బస్టాండ్ వద్ద గల ఆటో డ్రైవర్స్ యూనియన్ పాయింట్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, మోటారు వాహన చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు ఫిట్నెస్ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి డ్రైవర్ అప్రమత్తంగా ఉంటూ, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. అనంతరం భక్తుల యెడల క్రమశిక్షణతో, గౌరవంగా వ్యవహరిస్తామని సుమారు 200 మంది ఆటో డ్రైవర్ల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ..



**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):**విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మెరుగైన మార్కులు సాధించాలని సత్తా చాటాలని పి ఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ పటేల్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత సెకండరీ పాఠశాలలో పిఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెనులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ పటేల్, మండల విద్యాధికారి, మంతెన హేమలత లు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి మెరుగైన మార్కులు సాధించాలని,పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ అట్లీ ప్రాజెక్ట్‌కు షారుక్ ఖాన్ సపోర్ట్?



**హైదరాబాద్** భారతీయ సినీ పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టుల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ఒకటి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు సినీ పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారుక్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది కేవలం ఒక ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ వ్యూహంగా మారే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అల్లు అర్జున్ ఇప్పటికే పుష్ప సినిమాతో దేశవ్యాప్తంగా విపరీతమైన గుర్తింపు పొందాడు. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలు, గల్ఫ్ దేశాల్లో అతనికి భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. మరోవైపు షారుక్ ఖాన్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. అందుకే షారుక్ ఖాన్ ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేస్తే, అది ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. షారుక్ ఖాన్ సోషల్ మీడియా ప్రభావం కూడా ఈ సినిమాకు మరింత హైప్ తీసుకురాగలదని సినీ విశ్లేషకులు అంటున్నారు. అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు వంటి విదేశీ మార్కెట్లలో సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశముందని భావిస్తున్నారు. అలాగే బాలీవుడ్ మార్కెట్‌లో కూడా ఈ ప్రాజెక్ట్‌కు మరింత ప్రాచుర్యం లభించే అవకాశం ఉంది. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ ఓపెనింగ్స్ సాధించడానికి షారుక్ ఖాన్ మద్దతు ఒక బలమైన వేదికగా మారవచ్చని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇది టాలీవుడ్ □ బాలీవుడ్ మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడమే కాకుండా భారతీయ సినిమాను ప్రపంచ స్థాయిలో మరింత బలంగా నిలబెట్టే అవకాశం ఉందని సినీ పరిశ్రమలో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై చిత్ర బృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## డబ్బు చుట్టూ నడిచే కథ ఆకట్టుకుంటున్న సముద్రఖని 'కార్మేని సెల్వం' టీజర్!




**హైదరాబాద్** డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన 'కార్మేని సెల్వం' సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ద్విభాషా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో రూపొందింది. ఈ సినిమాను పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మించగా, రామ్ చక్రి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఏప్రిల్ 3, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్‌లో నేటి సమాజంలో డబ్బు కోసం మనుషులు పడే పోరాటం, ఆర్థిక ఒత్తిడులు మరియు జీవిత విలువలను ప్రభావితం చేసే పరిస్థితులను ఆసక్తికరంగా చూపించారు. టీజర్ ప్రారంభంలో సముద్రఖని చెప్పే శక్తివంతమైన వాయిస్ ఓవర్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. డబ్బు సంపాదించడానికి అనేక మార్గాలు ఉన్నాయని చెప్పే ఆ డైలాగ్‌తో టీజర్ మొదలవుతుంది. నేటి కాలంలో మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ఈ సినిమా కథలో ప్రధానంగా చూపించినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. ప్రత్యేకంగా క్రెడిట్ కార్డ్ సంస్కృతి, ఈఎంఐల భారం, క్రిప్టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మనుషుల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో టీజర్‌లో చూపించారు. సముద్రఖని కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు కనిపిస్తే, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో సముద్రఖని చెప్పే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలిడ డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి" అనే డైలాగ్ నేటి వినియోగదారి జీవనశైలికి అద్దం పడుతున్నట్లు కనిపిస్తోంది. ఈ చిత్రంలో సముద్రఖనితో పాటు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అలాగే లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం అందించగా, సంగీతాన్ని మ్యూజిక్ క్లౌడ్ స్టూడియో అందించింది. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ అంశాలను కలిపి రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం విడుదలైన టీజర్ మాత్రం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## అబ్రార్ ఒక్కడే కాదు భారత ఫ్రాంచైజీల్లో మరికొందరు పాక్ ఆటగాళ్లు




**న్యూఢిల్లీ,** ఇంగ్లండ్‌లో జరిగే ది హండ్రెడ్ లీగ్ వేలంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు కొనుగోలు చేయడం ఇటీవల వివాదానికి దారితీసింది. కావ్యా మారన్ నేతృత్వంలోని ఈ జట్టు అతనిని సుమారు రూ. 2.34 కోట్లకు తీసుకోవడంతో సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అబ్రార్ అహ్మద్ మాత్రమే కాకుండా, ఇప్పటికే పలు విదేశీ లీగ్‌లలో భారత ఫ్రాంచైజీలకు చెందిన జట్లలో మరికొందరు పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా ఆడిన విషయం బయటపడింది. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ జట్టు తరఫున పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ ఆమిర్, స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ గతంలో ప్రాతినిధ్యం వహించారు. ఈ జట్టుకు ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ యజమానులు అయిన షారుఖ్ ఖాన్, జూహీ చావ్లా, జై మెహతా భాగస్వాములుగా ఉన్నారు. అలాగే అమెరికాలో నిర్వహించే మేజర్ లీగ్ క్రికెట్‌లో సీటెల్ ఆర్కాస్ జట్టు తరఫున పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఇమాద్ వసీం గత సీజన్‌లో ఆడాడు. ఈ జట్టు ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యంలో భాగమైన జీఎంఆర్ గ్రూప్‌కు చెందినది. ఇక అంతర్జాతీయ లీగ్ టీ20లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఉన్నాయి. 2023□24 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు చెందిన అబుదాబి జట్టు తరఫున ఇమాద్ వసీం ఆడగా, మరో పాకిస్థాన్ క్రికెటర్ ఉస్మాన్ ఖాన్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు చెందిన ఎంఐ ఎమిరేట్స్ జట్టులో ప్రాతినిధ్యం వహించాడు. దీంతో విదేశీ లీగ్‌లలో భారత ఫ్రాంచైజీలు పాకిస్థాన్ ఆటగాళ్లను తీసుకోవడం ఇదే తొలిసారి కాదని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే అబ్రార్ అహ్మద్ కొనుగోలు నేపథ్యంలో ఈ విషయం మళ్లీ చర్చకు వచ్చింది.

## ఐపీఎల్ జట్ల ప్రాక్టీస్‌పై బీసీసీఐ కొత్త నిబంధనలు




**ముంబై,** ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఫ్రాంచైజీలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. జట్లకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రాక్టీస్ సెషన్లపై కొన్ని కఠిన నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇకపై ఒక జట్టు ప్రాక్టీస్ చేసిన పిచ్ లేదా నెట్స్‌ను మరో జట్టు ఉపయోగించేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేసింది. ప్రతి జట్టుకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన నెట్స్‌ను మాత్రమే కేటాయించాలని ఆతిథ్య సంఘాలకు సూచించింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం ఒక జట్టు ప్రాక్టీస్ ముగించిన తర్వాత వారు ఉపయోగించిన రేంజ్ హిట్టింగ్ వికెట్లు లేదా త్రో డౌన్ నెట్స్‌ను మరో జట్టు వాడకూడదు. దీంతో ప్రతి జట్టుకు సమానమైన పరిస్థితులు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. ప్రాక్టీస్ మ్యాచ్‌ల విషయంలో కూడా బోర్డు కొన్ని పరిమితులు విధించింది. ప్రతి ఫ్రాంచైజీ గరిష్ఠంగా రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడుకోవాలి. అయితే ఈ విషయాన్ని ముందుగానే బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. అలాగే ఈ మ్యాచ్‌లను అసలు మ్యాచ్ కోసం సిద్ధం చేసిన పిచ్‌పై నిర్వహించకూడదని స్పష్టం చేసింది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడితే అది మూడున్నర గంటలకు మించకూడదని కూడా పేర్కొంది. సీజన్‌లో ఒక ఫ్రాంచైజీ తమ తొలి హోమ్ మ్యాచ్ ఆడేందుకు నాలుగు రోజుల ముందు నుంచి ప్రధాన స్క్వేర్‌పై ఎలాంటి ప్రాక్టీస్ సెషన్లు లేదా మ్యాచ్‌లు నిర్వహించరాదు. ఈ సమయంలో హోమ్ జట్టు కోరితే రాష్ట్ర క్రికెట్ సంఘం ఎలాంటి రుసుము లేకుండా ప్రత్యామ్నాయ ప్రాక్టీస్ మైదానాన్ని అందుబాటులో ఉంచాలని సూచించింది. ప్రాక్టీస్ కోసం రెండు జట్లకు చెరో రెండు నెట్స్ కేటాయించబడతాయి. అదనంగా రేంజ్ హిట్టింగ్ కోసం ప్రధాన స్క్వేర్‌పై ఒక నెట్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రాక్టీస్ షెడ్యూల్ విషయంలో ఏవైనా వివాదాలు తలెత్తితే విజిటింగ్ జట్టుకు ప్రాధాన్యం ఇస్తామని బోర్డు వెల్లడించింది. సాధారణంగా హోమ్ జట్టుకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ ప్రయాణం, ముందు రోజు మ్యాచ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# పెద్దంపల్లె గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**జమ్మికుంట, మార్చి13, (మన వార్త ప్రతినిధి):** పెద్దంపల్లె గ్రామంలో శుక్రవారం నాడు పెద్దంపల్లి గ్రామం సర్పంచ్ ఏగీత పద్మ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బోనాల పండుగ వేడుకలు జరిగాయి. ఈ బోనాల ఉత్సవంలో గ్రామస్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు కొత్త కుండలను పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో వండిన నైవేద్యాన్ని (బోనం) తలపై మోస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారూ. శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో కోలాహలం నెలకొంది. స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ, బద్ది పోచమ్మ తల్లులను దర్శించుకుని, గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన..



**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ 22వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు 22వ కౌన్సిలర్ మంద రాధ అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్, అంగన్వాడి టీచర్ గుల్లి స్వరూప,ఆర్పి ఉమా, హెల్త్ డిపార్ట్మెంట్ మంజుల, ఆశ వర్కర్ వడ్లూరు రమ, పిల్లల తల్లులు 22వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద రాజేష్ పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ చైర్మెన్ సందర్శన..



**జమ్మికుంట, మార్చి 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో నిర్మాణ దశలో ఆగిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు.జమ్మికుంట పట్టణం చుట్టుపక్కల అనేక గ్రామాలకు ఉపాధి నిలయంగా పెరుగుతున్న జనాభా దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వ హయములో పనులు ప్రారంభించి నిర్మాణ దశలో ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ జమ్మికుంట పట్టణ ప్రజలకు నిరుపయోగంగా వున్న అసంపూర్తి మార్కెట్ సముదాయాన్ని మున్సిపల్ అధికారులు టీ పి ఎస్ రాజ్ కుమార్, ఏఈ వికాస్ లతో సందర్శించారు. నిర్మాణశీ ఆగిపోవడానికి గల కారణాలు తెలుసుకొని అతిత్వరలో ఉన్నత అధికారులకు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తిచేసి జమ్మికుంట పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఆరుగురు అరెస్ట్...

**-57,830 రూపాయల నగదు 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు ...**

**చేగుంట మార్చి 13 ( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరంపై పోలీసులు దారులు నిర్వహించారు రేఖ ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 57,830 రూపాయల నగదు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టెం వెంకటేష్, గోపాటి పెంటయ్య, ప్రవీణ్, శ్రీకాంత్ లను పట్టుకున్నట్లు తెలిపారు టాస్క్ ఫోర్సు పోలీసులు దాడులు నిర్వహించినట్టు వారు తెలిపారు, చేగుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పేకాట, బెట్టింగు, వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు, యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పోక్సో కేసులో ఒకరికి 3 నెలల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమాన

**-జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు,శిక్షలతోనే సమాజంలో మార్పు...**

**-నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపిలను,కోర్ట్ కానిస్టేబుల్లను అభినందించిన ఎల్లారెడ్డిపేట్ సి .ఐ ఓ.వెంకటేష్ ...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 13 : (మన వార్తా ప్రతినిధి)** మైనర్ బాలిక పై బలవంతపు వేధింపుల పోక్సోకేసులో ఒక నిందితునికి 03 నెలల జైలు శిక్షతో పాటు 1000-రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ శుక్రవారం రోజు తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి తెలిపారు.ఎస్ పి తెలిపిన వివరాల ప్రకారం ఒక మైనర్ బాలికను 2020 సంవత్సరంలో నింధితుడు మాచారెడ్డి మండలం బంజాపల్లి గ్రామానికి చెందిన సర్దార్ సింగ్ శంకర్ అనే వ్యక్తి మైనర్ బాలిక వెంట పడుతూ మాట్లాడమని బలవంతపు వేధింపులకు గురి చేయగా అట్టి విషయంలో మైనర్ బాలిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఆనాటి ఎస్.ఐ వెంకటకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినట్లు ఎస్పీ తెలిపారు.ప్రాసిక్యూషన్ తరపున పి.పి. పెంట శ్రీనివాస్ వాదించగా, ఎల్లారెడ్డిపేట్ ఎస్ ఐ కే.రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్లు శ్రీనివాస్,నవీన్ లు కోర్టులో 08 మంది సాక్షులను ప్రవేశ పెట్టీ కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిరిసిల్ల పోక్సో కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ నింధితుడు అయిన సర్దార్ సింగ్ కి 03 నెలల జైలు శిక్ష విధిస్తూ 1000 రూపాయల జరిమానా విధించారు.ఈసందర్భంగా ఎల్లారెడ్డిపేట్ సి .ఐ ఓ .వెంకటేష్ మాట్లాడుతూసమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు , ప్రాసిక్యూషన్ల సంయుక్త వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సి ఐసూచించారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ పెంట శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట్ ఎస్ ఐ రాహుల్ రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ లు నవీన్, శ్రీనివాస్, అప్పటి పోలీస్ అధికారులు ఎస్.ఐ వెంకటకృష్ణలను ఎల్లారెడ్డిపేట్ సి .ఐ వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు.




# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు వెండి కూడా ఒత్తిడిలోనే



**హైదరాబాద్** దేశీయ మార్కెట్లో బంగారం ధరలు శుక్రవారం స్వల్పంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో పాటు పెట్టుబడిదారుల జాగ్రత్త ధోరణి కారణంగా ధరల్లో తగ్గుదల కనిపించింది. 10 గ్రాముల బంగారం ధర సగటున రూ. 992 తగ్గి ప్రస్తుతం సుమారు రూ. 1.59 లక్షల వద్ద ట్రేడవుతోంది. అయితే నగరాలవారీగా ధరల్లో స్వల్ప తేడాలు కనిపిస్తున్నాయి.వెండి ధరలు కూడా స్వల్ప ఒత్తిడిలో కొనసాగుతున్నాయి. ఢిల్లీలో ఒక గ్రాము వెండి ధర రూ. 280గా ఉండగా, కిలో ధర రూ. 2,80,000గా ఉంది. చెన్నైలో ఒక గ్రాము వెండి రూ. 290గా ఉండగా కిలో ధర రూ. 2,90,000గా ఉంది. బెంగళూరు, ముంబై, పూణే మరియు కోల్‌కతా నగరాల్లో ఒక గ్రాము వెండి ధర రూ. 280గా, కిలో ధర రూ. 2,80,000గా నమోదైంది.ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. ఢిల్లీలో 18 క్యారెట్ బంగారం గ్రాముకు రూ. 12,607, 22 క్యారెట్ రూ. 14,745, 24 క్యారెట్ రూ. 16,084గా నమోదైంది. చెన్నైలో 18 క్యారెట్ బంగారం ధర గ్రాముకు రూ. 12,550, 22 క్యారెట్ రూ. 14,900, 24 క్యారెట్ రూ. 16,256గా ఉంది.బెంగళూరు నగరంలో 18 క్యారెట్ బంగారం ధర గ్రాముకు రూ. 12,052, 22 క్యారెట్ రూ. 14,730, 24 క్యారెట్ రూ. 16,069గా నమోదైంది. ముంబై మరియు పూణే నగరాల్లో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో మార్పులు, డాలర్ మారకం విలువలో హెచ్చుతగ్గులు మరియు పెట్టుబడిదారుల కొనుగోలు ధోరణి ఆధారంగా బంగారం, వెండి ధరల్లో రోజువారీగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ధరలు కొద్దిగా తగ్గినా, దీర్ఘకాలంలో బంగారం పెట్టుబడిగా స్థిరమైనదేనని వారు అభిప్రాయపడుతున్నారు

# పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం పెరిగిన వంట నూనె ధరలు



**న్యూఢిల్లీ,** పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావం భారతదేశంలోని వంటింటిపై పడుతోంది. సరఫరా వ్యవస్థపై ప్రభావం పడటంతో దేశంలో వంట గ్యాస్‌తో పాటు వంట నూనెల ధరలు కూడా పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఏర్పడిన అనిశ్చితి కారణంగా నూనెల ధరలు ఇటీవల రోజులుగా క్రమంగా పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.గత వారంతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్‌లో అన్ని రకాల వంట నూనెల ధరలు పెరిగాయి. ముఖ్యంగా సన్‌ఫ్లవర్ నూనె లీటరుకు సుమారు నాలుగు రూపాయల వరకు పెరిగింది. అలాగే పామాయిల్, వేరుశనగ నూనెల ధరలు కూడా లీటరుకు ఒక రూపాయి నుంచి రెండు రూపాయల యాభై పైసల వరకు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు.భారతదేశం తన వంట నూనెల అవసరాల్లో దాదాపు తొంభై శాతం వరకు విదేశీ దిగుమతులపై ఆధారపడుతోంది. పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ ఉద్రిక్తతలు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరగడం, రవాణా వ్యయాలు అధికమవడం వంటి కారణాలు ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వంట నూనెల ధరలు మరింత పెరిగే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.